దేశానికి రోల్‌మోడల్ 'మిషన్ భగీరథ'

- ❖ మెదక్ జిల్లాలో 659 గ్రామాలకు నీటి సరఫరా
- ❖ 25 రోజుల్లో మిగతా 303 గ్రామాలకు నీరు
- ❖ మహిళల నీటి గోసతీర్చేందుకు ఈ బృహత్ పథకం
- ❖ భగీరథ నీటి సరఫరా ట్రయల్‌రన్
- ❖ జక్కన్నపేటలో ప్రారంభించిన మంత్రి హరీష్‌రావు

జక్కన్నపేట వద్ద మిషన్ భగీరథ పథకం ప్రారంభిస్తున్న మంత్రి హరీష్‌రావు

మెదక్ రూరల్, ఏప్రిల్ 6: ముఖ్యమంత్రి కేసీఆర్ మది లో నుండి పుట్టిన మిషన్ భగీరథ పథకం దేశానికి రోల్‌మోడల్ లాంటిదని రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. మెదక్ జిల్లాలో 965 కోట్లతో వాటర్ గ్రిడ్ పనులు జరుగుతుండగా ఇప్పటికే 659 గ్రామాలకు నీటిసరఫరా జరుగుతుంది, మిగతా 303 గ్రామాలకు 25 రోజుల్లో ఇస్తామని ప్రకటించారు. శుక్రవారం మెదక్ నియోజకవర్గం హవేళీఘణాపూర్ మండలం జక్కన్నపేట శ్రీ లక్ష్మీనృసింహస్వామి గుట్టవద్ద డిప్యూటీ స్పీకర్ ఎం.పద్మాదేవేందర్‌రెడ్డితో మిషన్ భగీరథ ట్రయల్‌రన్, పైప్‌లైన్ ప్రారంభించారు. నీటి సామర్థ్యం, ఓహెచ్‌బిఆర్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జిల్లాలో వేగంగా పనులు జరుగుతున్నట్టు పేర్కొన్నారు. 68.4 శాతం పనులు పూర్తయ్యాయన్నారు. మెదక్ పట్టణంలో వరల్డ్ బ్యాంకు పనులు కొంత ఆలస్యంగా జరుగుతున్నాయన్నారు. ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు లేకుండా పనులు జరిగేలా కలెక్టర్ ప్రతి వారం సమీక్షిస్తారన్నారు. 874 కిలోమీటర్ల మెయిన్ పైప్‌లైన్ పనులు పూర్తయ్యాయన్నారు. ఈ పథకం దేశంలోని 29 రాష్ట్రాల్లో ఆదర్శంగా నిలిచిందని హరీష్‌రావు పేర్కొన్నారు. పార్టీలకతీతంగా అన్ని నియోజకవర్గాల్లో తాగునీటిని అందించే మంచి పథకం అన్నారు. రికార్డు స్థాయిలో నీటిని సరఫరా చేస్తున్నామన్నారు. కాంగ్రెస్ హయాంలో ఐదారేళ్లు పట్టేది కానీ నేడు త్వరితగతిన పనులు పూర్తిచేసి సరఫరా చేస్తున్నట్టు తెలిపారు. పట్టుదలతో పథకాలను చేపట్టిన మహిళల నీటి గోస తీర్చుతున్నట్టు హరీష్‌రావు వెల్లడించారు. శాశ్వతంగా నీటితిప్పలు లేకుం డా చేయడం తెలంగాణ ప్రభుత్వానికే గర్వకారణం అన్నారు. ప్రజలంతా కేసీఆర్‌కు రుణపడి ఉంటారన్నారు.

మూడవ పంటకు కూడా నీరిచ్చాం

కాంగ్రెస్ హయాంలో సింగూరు నీరు హైదరాబాద్‌కు తరలిస్తే మన ప్రభుత్వం పూర్తిగా మెదక్ జిల్లాకు ఉపయోగిస్తుందని మంత్రి హరీష్‌రావు అన్నారు. సింగూరు నుండి ఆందోల్ కాల్వల కింద 40 వేల ఎకరాలకు, ఘన్‌పూర్ ఆనకట్ట కింద 21 వేల ఎకరాలకు మూడవ పంటలకు కూడా నీరిచ్చిన ఘనత మనదేనన్నారు. మహబూబ్‌నగర్ చివరి ఆయకట్టుతో పాటు మంజీర నది నుండి ఫరీద్‌పూర్, సర్దన వరకు నీరిచ్చామని దీంతో వేలాది ఎకరాలకు సాగునీరు సకాలంలో అందడం వల్ల పంటలు ఎండిపోకుండా కాపాడగలిగామన్నారు. మనది రైతు ప్రభుత్వం కాబట్టి 24 గంటలపాటు వారి గురించే ఆలోచిస్తున్నా మన్నారు. పంటలు చేతి కొస్తున్నందున అవసరం మేరకు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఐకెపి, సొసైటీల ద్వారా ఏర్పాటుచేసి రైతులు మద్దతు ధర అందించి 48 గంటల్లో డబ్బులు బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తామని తెలిపారు.

సర్దన నుండి లిఫ్ట్, అధికారులకు మంత్రి ఆదేశం

మంజీర నది సర్దన వద్ద తాగునీటి కోసం నిర్మించిన ఇంటెక్‌వెల్ ప్రస్తుతం వృథాగా ఉంటున్నందున దాన్ని ఎత్తిపోతల పథకం ఏర్పాటు చేస్తే నాలుగైదు చెర్వులు నింపే అవకాశం ఉంటుందని డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డి మంత్రి హరీష్‌రావును కోరారు. స్పందించిన మంత్రి ఎత్తిపోతల పథకానికి అప్పగిస్తున్నట్టు లేఖ ఇవ్వాల్సిందిగా అక్కడే ఉన్న ఆర్‌డబ్ల్యుఎస్ సిఇ విజయ్‌ప్రకాశ్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ రాజమణి మురళీయాదవ్, కలెక్టర్ ధర్మారెడ్డి, జేసీ నగేశ్, ఎంపీపీ లక్ష్మీకిష్టయ్య, జడ్పీటీసీ లావణ్యారెడ్డి, స్థానిక ఎంపీటీసీ మాధవి, మిషన్ భగీరథ ఇఇ సురేశ్, డిఇ దినేష్ పాల్గొన్నారు.

జూన్ వరకు పది కోట్ల పనిదినాలు పూర్తి చేయండి

అధికారులకు మంత్రి జూపల్లి ఆదేశం

ఆంధ్రభూమి బ్యూరో

హైదరాబాద్, ఏప్రిల్ 6: జూన్ మాసంతానికి పది కోట్ల పనిదినాల లక్ష్యాన్ని పూర్తి చేయాలని మంత్రి జూపల్లి కృష్ణారావు అధికారులను ఆదేశించారు. శుక్రవారం రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ నుంచి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, హరిత హారంపై మంత్రి జూపల్లి కృష్ణారావు ముఖ్య కార్యదర్శి వికాస్ రాజ్, కమిషనర్ నీతూ ప్రసాద్‌లతో కలిసి వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు.

రాష్ట్రంలో 50 లక్షల జాబ్ కార్డులు ఉన్నాయని, వారికి పది కోట్ల పనిదినాల కల్పించి జూన్ మాసాంతం వరకు రాష్ట్ర లక్ష్యాన్ని సాధించే దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లా అధికారులు వారి వారి జిల్లాల్లో ఉన్న జాబ్‌కార్డుదారులకు ఎక్కువ పనిదినాలను కల్పించి రాష్ట్ర లక్ష్యాన్ని పూర్తి చేయాలన్నారు.

తెలంగాణ ప్రభుత్వము
పర్యవేక్షక ఇంజనీర్ (ర.భ) ప్రధాన కార్యాలయ సర్కిల్,
హైదరాబాద్, ఖైరతాబాద్, హైదరాబాద్-500004

NIT.No.01/T4/TS/SEHQC/HC/Video Conference/2018-19 తేది: 04-04-2018

పని పేరు: హైదరాబాద్ హైకోర్టు ప్రాంగణంలో ప్రధాన భవనములో 2వ అంతస్తులోగల వీడియో కాన్ఫరెన్స్ హాల్ మరియు పూర్తి కోర్టు సమావేశ హాలు సదుపాయము (వసతి) ఏర్పాటుచేయుట. సుమారుగ అంచనా కాంట్రాక్టు విలువ: రూ.35,04,812/-లు. టెండర్లు స్వీకరించుటకు చివరి తేది మరియు సమయం: 13-04-2018న మ.గం.3.30ల వరకు. టెండర్లు తెరచు తేది: 13-04-2018న సా.గం.4.00లకు 06-04-2018న మ.గం.3.00ల నుండి తదుపరి వివరములు ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ వద్ద https://tender.eprocurement.gov.in అను వెబ్‌సైట్‌పై చూడవచ్చును.

సం/-పర్యవేక్షక ఇంజనీర్ (ర.భ) తరఫున
R.O.No.41/CL/Advt/1/1/2018-19 ప్రధాన కార్యాలయం సర్కిల్, హైదరాబాద్

hmda Growing Global
హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ
బ్లాక్-'ఎ', హెచ్ఎండిఏ కాంప్లెక్స్, తార్నాక, హైదరాబాద్-500007.

2008, HMDA చట్టంలోని అధికరణ 15(3) కింద బహిరంగ ప్రకటన

2008, హెచ్ఎండిఏ చట్టంలోని అధికరణ 15లోని ఉప అధికరణ (1)ద్వారా సంక్రమించిన అధికారములను వినియోగించుకుని G.O.Ms.No.288, MA&UD, తేది: 03-04-2008 ప్రకారం ముందటి HUDA-2021 కొరకు నిర్దేశించబడిన మాస్టర్ ప్లాన్‌లో స్థల వినియోగ ముందుచూపుకు దిగువ నిర్దిష్టపరిచిన డ్రాఫ్ట్ మార్పు చేయుటకు ఇది ప్రతిపాదించబడింది.
రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి (మండలం) మదీనగూడ (గ్రామం)లో సర్వే నెం.211(పి)లోని స్థలం విస్తీర్ణం 4427.50 చ.మీలు, దానిని వాటర్ బాడీ (నీటిమండలి)గాకొంత, ఖాళీ స్థలంగా కొంత భాగాన్ని ప్రస్తుతం గుర్తించిన సదరు స్థలాన్ని నివాస వినియోగ జోన్‌గా పేరు పెట్టుటకు ఇప్పుడు ప్రతిపాదించబడింది.
పై వివరములు http://gazette.telangana.gov.in//and http://hmda.gov.in// అను వెబ్‌సైట్లలో లభించును. సదరు ప్రతిపాదనలకు ఏవ్యక్తి లేదా బాడీ నుండి అభ్యంతరాలు/సూచనలు ఆమోదించబడును. ఈ ప్రకటన ప్రచురణ తేదీ నుండి పదిహేను (15) రోజులలోగా ఎం.సి, హెచ్ఎండిఏ వారికి లేదా సెక్రటరీ MA&UD శాఖ, తెలంగాణ సచివాలయం హైదరాబాద్ వారికి వ్రాతపూర్వకములో వారలు అభ్యంతరాలు/సూచనలు దాఖలుచేయవచ్చును.

సం/- మెట్రోపాలిటన్ కమీషనర్ తరఫున, హెచ్ఎండిఏ

మేజిస్ట్రేట్ నివాసంపై ఏసీబీ దాడులు

లంచం తీసుకున్నారని న్యాయవాదుల ఫిర్యాదు

మేజిస్ట్రేట్ మధును కరీంనగర్‌కు తరలిస్తున్న ఏసీబీ పోలీసులు

జగిత్యాల క్రైమ్, ఏప్రిల్ 6: జగిత్యాల ఫస్ట్ క్లాస్ అదనపుజూనియర్ సివిల్ జడ్జి ఎస్. మధు నివాసంలో శుక్రవారం ఉదయం ఏసీబీ దాడులు నిర్వహించడం జిల్లా కేంద్రమైన జగిత్యాలలో తీవ్ర సంచలనం సృష్టించింది. వరంగల్‌కు చెందిన జగిత్యాల కోర్టులో రెండున్నరేళ్లుగా ఫస్ట్ క్లాస్ జూనియర్ సివిల్ జడ్జీ పని చేస్తున్న ఎస్. మధు వైఖరిని నిరసిస్తూ బార్ అసోసియేషన్ సభ్యులు విధులను బహిష్కరించి వారం రోజుల నుండి నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలోనే మధుపై జగిత్యాల బార్ అసోసియేషన్‌తోపాటు రామకృష్ణారావు, వెంకటేశ్వర్‌రావులు నేరస్తుల కేసులను కొట్టివేసేందుకు ఒకరి వద్ద పది వేలు, మరొకరి వద్ద 50 వేలు లంచంగా ఇవ్వాలని మెజిస్ట్రేట్ మధు డిమాండ్ చేసి వసూలు చేశారని వారు హైకోర్టుకు వెళ్లి ఫిర్యాదులు చేశారు. ఈ మేరకు స్పందించిన హైకోర్టు మెజిస్ట్రేట్ నివాసంలో సోదాలు జరపాలని ఏసీబీని ఆదేశించింది. దీంతో శుక్రవారం ఉదయం 6 గంటలకే మెజిస్ట్రేట్ నివాసానికి చేరుకుని ఏసీబీ అడిషనల్ ఎస్పీ రమణకుమార్, డిఎస్పీ కిరణ్ కుమార్, 10మంది సీఐల ఆధ్వర్యంలో ఏసీబీ అధికారులు విస్తృత సోదాలు చేశారు. ఈ సందర్భంగా రూ. 4.20 లక్షల నగదుతో పాటు 6సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.

అనంతరం కరీంనగర్‌లోని ఏసీబీ కోర్టుకు తరలించారు. మెజిస్ట్రేట్ మధు నివసిస్తున్న ప్రాంతంలో ఇతరులు ఎవరినీ అనుమతించకుండా జగిత్యాల టౌన్ సీఐ ప్రకాష్ అధ్వర్యంలో పోలీసులు బారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. అలాగే మెజిస్ట్రేట్ మధుకు స్థానిక వైద్యులతో వైద్య పరీక్షలు చేయించారు.

కాంగ్రెస్ వారు కళ్లులేని కబోదులు

- ❖ ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని గడ్డంకుమార్‌రెడ్డిగా గుర్తించాం
- ❖ కాంగ్రెస్, బీజేపీలకు వచ్చే ఎన్నికల్లో అడ్రస్ ఉండదు
- ❖ హోంమంత్రి నాయిని నర్సింహారెడ్డి ధ్వజం

మెదక్‌లో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న హోంమంత్రి

మెదక్, ఏప్రిల్ 6: కాంగ్రెస్ వారు కళ్లులేని కబోదులని తెలంగాణ రాష్ట్ర హోంమంత్రి నాయిని నర్సింహారెడ్డి అన్నారు. శుక్రవారం మెదక్ పట్టణంలో 45.65 లక్షలతో నిర్మించిన డీఎస్పీ భవనాన్ని మంత్రి హరీష్‌రావు, ఉపసభాపతి పద్మాదేవేందర్‌రెడ్డి, జడ్పీ చైర్మన్ రాజమణి మురళీయాదవ్‌లతో కలిసి హోంమంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మెదక్ డీఎస్పీ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని గడ్డం కుమార్‌రెడ్డిగా భావిస్తున్నట్టు ఆయన తెలిపారు. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రభు త్వ సంక్షేమ పథకాలే కాకుండా అభివృద్ధి పథకాలపై అడ్డగోలుగా మాట్లాడుతున్నారని హోంమంత్రి ఆరోపించారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు 16 మంది, బీజేపీ ఎమ్మెల్యేలు ఐదుగురు మెజార్టీ లేని ఈ ఇరువురికీ ప్రజాస్వామ్యంలో మనుగడ లేదని ఆయన స్పష్టం చేశారు. రాబోయే ఎన్నికల్లో వీరికున్న సీట్లు దక్కుతాయా లేవా అనేది ప్రశ్నార్థకరమన్నారు. కాగా కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, బీజేపీ ఎమ్మెల్యేలు మెజార్టీ లేకపోయినప్పటికీ సర్వే రిపోర్టు ప్రకారం ఈ రెండు పార్టీలు కూడా వచ్చే ఎన్నికల్లో చిత్తుగా ఓడిపోతాయని ఆయన తెలిపారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధిస్తే గడ్డంకుమార్‌రెడ్డి (ఉత్తమ్) గడ్డం తీసేస్తానని పలికిన మాటలను హోం మంత్రి గుర్తుచేశారు. మరో 10 సంవత్సరాలు తెలంగాణ రాష్ట్రంలో తెరాస ప్రభుత్వం కొనసాగుతుందని, కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉంటారని ఆయన జోస్యం చెప్పారు. మాజీ ప్రధానమంత్రి మన్మోహన్‌సింగ్ తెలంగాణ ప్రభుత్వాన్ని అభినందించారని ఆయ న తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి మతిలేదు, బుద్ధి లేదని ఆయన తీవ్రంగా స్పందించారు. కేంద్ర మంత్రులు, ఇంజనీర్లు తెలంగాణ ప్రభుత్వంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై, మంత్రి హరీష్‌రావు చేపట్టిన మిషన్ కాకతీయ పనుల విషయంలో అభివర్ణించారన్నారు. ఓట్లకోసం తెలంగాణ ప్రభుత్వాన్ని తిడితే బిడ్డా మీ అడ్రస్ లేకుండా పోతుందని ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని హోంమంత్రి హెచ్చరించారు. 29 రాష్ట్రాల్లో లేనటువంటి కల్యాణ లక్ష్మీ, షాదీముబారక్ పథకాలను ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన చరిత్రాత్మకమైన పథకాన్ని ఇతర రాష్ట్రాలు గౌరవిస్తున్నాయన్నారు.

మొదట 51 వేలు, తరువాత 75 వేలు, ఇప్పుడు లక్షా 116 రూపాయలు పెళ్లి పందిరిలోనే ఆడ పిల్లలకు చెక్కులను అందజేస్తున్నట్టు ఆయన తెలిపారు. ఇలాంటి అత్యున్నతమైన పథకాలు ప్రవేశపెట్టినప్పటికీ తెలంగాణ ప్రభుత్వంపై దుమ్మెత్తిపోస్తున్న కాంగ్రెస్ నేతలపైనే ప్రభావం పడుతుందని నాయిని నర్సింహారెడ్డి హెచ్చరించారు. వెయ్యిమంది కానిస్టేబుళ్లను తెలంగాణలో నియామకం చేసినట్టు తెలిపారు. అందులో 33 శాతం మహిళలకు రిజర్వేషన్లు కల్పించగా 750 మంది ఆడపిల్లలకు కానిస్టేబుల్ ఉద్యోగాలు వచ్చాయన్నారు. అంతే కాకుండా మరో నాలుగు వేల మందిని అపాయింట్‌మెంట్ చేసుకోవాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. పోలీస్‌స్టేషన్‌లో ప్రతి పోలీస్ ఉద్యోగులు ఫిట్‌నెస్ కోసం అనేక పరికరాలను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. రెస్ట్ రూమ్‌లను కట్టిస్తున్నట్లు తెలిపారు.

గుడుంబా, పేకాట బంద్ చేయించాం, చాలా కుటుంబాల నుండి మహిళలు ముఖ్యమంత్రికి ఫోన్ చేసి అభినందనలు తెలుపుతున్నారని ఆయన తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. సీసీ కెమెరాల ద్వారా దొంగతనాలు, గుండాయిజం పూర్తి స్థాయిలో తగ్గిందన్నారు. ఇప్పటికే 120 మందిని పీడీ యాక్ట్ క్రింద కేసులు పెట్టి జైలులో పెట్టామన్నారు.

ఫారం-ఎ

బహిరంగ ప్రకటన

(2016 ఇన్‌సాల్వెన్సీ మరియు బ్యాంకర్‌ప్టసీ బోర్డు ఆఫ్ ఇండియా
కార్పొరేట్ వ్యక్తుల కోసం ఇన్‌సాల్వెన్సీ తీర్మానం ప్రాసెస్)
నియమావళులలోని నియమావళి 6 కింద)

ఈస్ట్‌కోస్ట్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క క్రెడిటార్ల శ్రద్ధకోసం

సంబంధిత వివరాలు

1.	కార్పొరేట్ పేరు:	ఈస్ట్‌కోస్ట్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్
2.	కార్పొరేట్ అప్పుదారు స్థాపించిన తేది	19 జనవరి, 2007
3.	కార్పొరేట్ అప్పుదారు ఏ అధికారి కింద స్థాపించారు/నమోదుచేసారు	కంపెనీల రిజిస్ట్రార్, హైదరాబాద్
4.	కార్పొరేట్ అప్పుదారు యొక్క కార్పొరేట్ గుర్తింపు నంబరు/లిమిటెడ్ లయబిలిటీ గుర్తింపు నంబరు	CIN: U40105TG2007PTC058753
5.	కార్పొరేట్ అప్పుదారు యొక్క అసలు కార్యాలయం (ఏదైనా) మరియు నమోదిత కార్యాలయ చిరునామా	నమోదిత కార్యాలయం: ఇంటి నెం.7-1-50, ఫ్లాట్ నెం.203, మైనేని అపార్ట్‌మెంట్స్, ధరంకరంరోడ్, అమీర్‌పేట్, హైదరాబాద్, తెలంగాణ-500016, ఇండియా
6.	కార్పొరేట్ అప్పుదారుకు సంబంధించి ఇన్‌సాల్వెన్సీ ప్రారంభించిన తేది:	3 ఏప్రిల్, 2018 (CP(IB)No.22/7/HDB/2018 మరియు CP(IB)No.23/7/HDB/2018 లో 3 ఏప్రిల్ 2018న తేదీగల ఎన్‌సిఎల్‌టి ఉత్తర్వు ప్రకారం)
7.	ఇన్‌సాల్వెన్సీ తీర్మానం విధానంలో మూసివేత యొక్క అంచనా తేది	30 సెప్టెంబర్ 2018 (ఇన్‌సాల్వెన్సీ ప్రారంభ తేదీ నుండి 180 రోజులు)
8.	ఇంట్రిమ్ తీర్మానపు ప్రొఫెషనల్‌గా చలాయిస్తున్న ఇన్‌సాల్వెన్సీ ప్రొఫెషనల్ యొక్క పేరు మరియు నమోదిత నంబరు	పేరు: దేవేంద్ర ప్రసాద్, రిజిస్ట్రేషన్ నెం. IBBI/IPA-002/IP-N00436/2017-2018/11271
9.	బోర్డుతో నమోదమైన విధంగా ఇంట్రిమ్ తీర్మానపు ప్రొఫెషనల్ యొక్క చిరునామా మరియు ఇ-మెయిల్	చిరునామా: ఫ్లాట్-1304, ఎ-వింగ్, రహేజ రిడ్జ్‌వుడ్, నెస్కో దగ్గర, గుర్గావ్ (తూర్పు), ముంబయి సిటీ, మహారాష్ట్ర-400063. ఇ-మెయిల్:dp195709.@gmail.com
10.	వరుస సంఖ్య 9లో ఇచ్చిన వాటి నుంచి ఏదైనా తేడా ఉన్నట్లయితే, ఇంట్రిమ్ తీర్మానపు ప్రొఫెషనల్‌తో సంప్రదింపుల కోసం వినియోగించవలసిన చిరునామా మరియు ఇ-మెయిల్.	క్లెయిములపై అన్ని సంప్రదింపులు కొరకు చిరునామా: బిడిఓ రీస్ట్రక్చరింగ్ అడ్వైజరీ ఎల్ఎల్‌పి నెంబర్లు 201 మరియు 202, 2వ అంతస్తు, మన్‌భూమ్ జడే టవర్స్, ఎంసిహెచ్ నెం.6-3-1090/ఎ/12 మరియు 13, సోమాజిగూడ, హైదరాబాద్-500082, తెలంగాణ. ఇ-మెయిల్: **irp.eastcoast@bdo.in**
11.	క్లెయిములు దాఖలు చేయుటకు చివరి తేది:	18 ఏప్రిల్, 2018

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా order No.CP(IB)No.22/7/HDB/2018 మరియు No.CP(IB)No.23/7/HDB/2018 తేది 3 ఏప్రిల్ 2018 ప్రకారం ఈస్ట్‌కోస్ట్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్‌పై కార్పొరేట్ ఇన్‌సాల్వెన్సీ తీర్మానం విధానం ప్రారంభించుటకు హైదరాబాద్ వద్దగల గౌరవ నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ (NCLT) వారు ఆదేశించినారు మరియు ప్రతిని సిద్ధం చేసారు మరియు 4 ఏప్రిల్ 2018న తెలియపర్చింది. ఐటమ్ 10కి ఎదురుగా పేర్కొనిన చిరునామా వద్దకు ఇంట్రిమ్ తీర్మానపు ప్రొఫెషనల్‌కి 18 ఏప్రిల్ 2018న లేదా ముందుగా వారియొక్క క్లయిములు యొక్క సాక్ష్యాధారాలు ఈస్ట్‌కోస్ట్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క క్రెడిటార్లు దాఖలు చేయుటకు ఇందుమూలముగా కోరడమైనది.

2016 ఇన్‌సాల్వెన్సీ మరియు బ్యాంకర్‌ప్టసీ బోర్డు ఆఫ్ ఇండియా (కార్పొరేట్ వ్యక్తి కోసం ఇన్‌సాల్వెన్సీ తీర్మానపు విధానం) రెగ్యులేషన్స్‌లోని చాప్టరు-IV ప్రకారం క్లయిములు యొక్క సాక్ష్యాధారాలు దాఖలు చేయవలెను. క్లయిముల యొక్క డాక్యుమెంటరీ సాక్ష్యాధారాలు సహకారముతోను మరియు దిగువ నిర్దిష్టపరిచిన నిర్దేశించిన ఫారముల ద్వారా క్లయిములయొక్క సాక్ష్యాధారాలు దాఖలు చేయవలెను.

1. ఫారం-బి: పనివారలు మరియు ఉద్యోగులు తప్ప నిర్వహణ క్రెడిటార్లచే క్లయిము
2. ఫారం-సి: ఫైనాన్షియల్ క్రెడిటార్లచే క్లయిము
3. ఫారం-డి: పనివారలు లేదా ఉద్యోగులుచే క్లయిము
4. ఫారం-ఇ: ఉద్యోగులు మరియు పనివారలు యొక్క అధీకృత ప్రతినిధిచే క్లయిము
5. ఫారము-ఎఫ్: క్రెడిటార్లచే క్లయిము (ఫైనాన్షియల్ క్రెడిటార్లు మరియు ఆపరేషనల్ క్రెడిటార్లు కాకుండా)

2016 ఇన్‌సాల్వెన్సీ మరియు బ్యాంకర్‌ప్టసీ బోర్డు ఆఫ్ ఇండియా (కార్పొరేట్ వ్యక్తులు కోసం ఇన్‌సాల్వెన్సీ తీర్మానపు విధానం) నియమావళులు యొక్క www.ibbi.gov.in అను వెబ్‌సైట్ నుండి పై పేర్కొనిన ఫారములు డౌన్‌లోడు చేసుకోవచ్చును.

ఫైనాన్షియల్ క్రెడిటార్లు వారియొక్క క్లయిములు సాక్ష్యాధారాలు ఎలక్ట్రానిక్ విధానాల ద్వారా మాత్రమే దాఖలు చేయవలెను మరియు క్లయిము చేయనివారుగా పెట్టబడును. అనగా వారలు కార్పొరేట్ అప్పుదారుకి సంబంధం లేని పార్టీ పనిమనిషి (పనిమనుషులు) మరియు ఉద్యోగి (ఉద్యోగులు) కలుపుకుని నిర్వహణ క్రెడిటార్లు స్వయంగా, తపాలాద్వారా లేదా ఎలక్ట్రానిక్ విధానాల ద్వారా క్లయిములు యొక్క సాక్ష్యాధారాలు దాఖలు చేయవచ్చును. అధికరణ 33 కింద కార్పొరేట్ అప్పుదారు యొక్క లిక్విడేషన్ కోసం ఉత్తర్వు జారీ అయింది లేదా అధికరణ 31లోని ఉప అధికరం (1) కింద తీర్మానపు ప్లాను బెంచ్ ఆమోదించేవరకు లేదా కార్పొరేట్ ఇన్‌సాల్వెన్సీ విధానం పూర్తయ్యేవరకు పై ఉత్తర్వు తెలియజేసిన తేదీ నుంచి అమలుకు ఐబిసి యొక్క అధికరణ 4 కింద సదరు కార్పొరేట్ అప్పుదారుపై చర్య, రికవరీ, అన్నిరకాల సూట్స్ సందర్భముగా నిషేధించుటకు మారటోరియం (నీతి) ఆజ్ఞాపించింది అదియు ఏది ముందైతే అదే.

క్లయిముల తప్పుడు సాక్ష్యాధారాలు లేదా తప్పుడు దారికి తీసుకెళ్లే సాక్ష్యాధారాలు దాఖలు చేసినట్లయితే పెనాల్టీలు ఆకర్షించును.

తేది: 6 ఏప్రిల్ 2018
స్థలం ముంబయి

సం/-
దేవేంద్రప్రసాద్
ఈస్ట్‌కోస్ట్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ తరఫున
ఇంట్రిమ్ తీర్మానపు ప్రొఫెషనల్
IBBI/IPA-002/IP-N00436/2017-2018/11271

ప్రపంచ స్థాయి ఐటీ సిటీ హైదరాబాద్

- ❖ హార్ట్‌వేర్‌లో చైనా..సాఫ్ట్‌వేర్‌లో ఇండియా ముందున్నాయి
- ❖ టీ హబ్‌ను సందర్శించిన చైనా పాత్రికేయుల బృందం

టీహబ్, ఐఎస్‌బీలను సందర్శించేందుకు వచ్చిన చైనా పాత్రికేయుల బృందం

ఆంధ్రభూమి బ్యూరో

హైదరాబాద్, ఏప్రిల్ 6: ప్రపంచ స్థాయి ఐటీ సిటీగా హైదరాబాద్ ఎదుగుతోందని చైనా పాత్రికేయుల బృందం ప్రశంసించింది. హార్ట్‌వేర్ రంగంలో చైనా, సాఫ్ట్‌వేర్‌లో భారతదేశం ముందున్నాయని, పరస్పరం సహకరించుకుంటే ఇరుదేశాల్లో మరింత అభివృద్ధి సాధ్యమవుతుందని కూడా వ్యాఖ్యానించింది. శుక్రవారం నగరంలోని టీహబ్, టీసీఎస్, ఐఎస్‌బీల సందర్శన కోసం ఈ బృందం నగరానికి విచ్చేసింది. చైనాకు చెందిన తొమ్మిది మంది పాత్రికేయుల బృందం రెండు దేశాల మధ్య సత్సంబంధాలను కొనసాగించేందుకు భారత విదేశాంగ శాఖ సౌజన్యంతో రాష్ట్ర సమాచార సంబంధాల శాఖ సహకారంతో మూడురోజుల పాటు రాష్ట్రంలో పర్యటించనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ బృందంలో చైనాకు చెందిన సీసీ టీవీ ఎడిటర్ సున్‌వై, న్యూస్ కైక్సిన్ చీఫ్ ఎడిటర్ కుయుంక్సు, ది అబ్జర్వర్ ఎడిటర్ కు క్వియన్, పీయర్ వీడియో డైరెక్టర్ హాంగ్ హో, ఫ్రీలాన్స్ జర్నలిస్టు లియుయు, గాంగ్‌డౌన్ రేడియో, టెలివిజన్ ప్రొడ్యూసర్ క్సు లియాంగ్, చైనా న్యూస్ సర్వీసు రిపోర్టర్ కై మినిజే, క్యూ డైలీ సీనియర్ కరస్పాండెంట్ గ్యు ట్యియన్లీ ఉన్న ఈ బృందంతో పాటు కేంద్ర విదేశీ వ్యవహారాల శాఖ పబ్లిసిటీ ఆఫీసర్ రాజేంద్రకుమార్, రాష్ట్ర మీడియా అకాడమీ కార్యదర్శి బి. రాజమౌళి, సమాచార పౌర సంబంధాల శాఖ ఎడి వై. వెంకటేశ్వర్లు వారి పర్యటనకు సమన్వయం అందిస్తున్నారు. రెండు సంవత్సరాల 4 నెలల క్రితం ఏర్పడిన టీ హబ్ కేంద్రం 150 స్టార్టప్ కంపెనీలు తమ సాఫ్ట్‌వేర్ ఉత్పత్తులను తయారు చేసి మార్కెటింగ్ చేస్తున్నట్లు టీ హబ్ నిర్వాహకులు వీటర్, తన్మయ, పత్రి రాహుల్, భవిరిశెట్టి శ్రీహర్ష చైనా పాత్రికేయుల బృందానికి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. 2020 నాటికి ప్రపంచంలోనే అతి పెద్ద ఐటీ కేంద్రంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దటమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ఐటీ ఉత్పత్తులతో పాటు మార్కెటింగ్ సదుపాయాలను కల్పిస్తున్నట్లు వివరించారు. పర్యావరణ పరిరక్షణ బయో టెక్నాలజీ, రోడ్డు భద్రత, ఇంధన వినియోగం రంగాల్లో పరిశోధనలు చేస్తున్నట్లు తెలిపారు. విద్యుత్ వాహనాల ఉత్పత్తికి మెరుగైన బ్యాటరీలను, రీఛార్జింగ్ సదుపాయాలను కల్పించేందకు కృషి చేస్తున్నట్లు వివరించారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ప్రముఖ విశ్వవిద్యాలయాలతో అవగాహన ఒప్పందాలను కుదుర్చుకున్నట్లు ఐఎస్‌బీ విదేశీ వ్యవహారాల సీనియర్ మేనేజర్ సందీప్ జమ్మలమడక వివరించారు. చైనాతో కూడా అటువంటి ఒప్పందాలు జరుపనున్నట్లు తెలిపారు. ఐఎస్‌బీకి ప్రపంచ స్థాయిలో 28వ ర్యాంకు, ఆసియాలో 5వ ర్యాంకు, ఇండియాలో మొదటి ర్యాంకు లభించినట్లు తెలిపారు. 120 దేశాలకు చెందిన ఉద్యోగులు టీసిఎస్‌లో పనిచేస్తున్నట్లు అక్కడ ఉపాధ్యక్షులు ప్రాంతీయ అధిపతి వి.రాజన్న చైనా బృందానికి వెల్లడించారు. చైనాతో పాటు 49 దేశాలకు సాఫ్ట్‌వేర్ ఉత్పత్తులను విక్రయిస్తున్నట్లు, చైనాలో 70 శాతం, ఇండియాలో 30శాతం డొమెస్టిక్ ఐటీ వినియోగం ఉందని పేర్కొన్నారు. చైనా విశ్వవిద్యాలయాలతో ఒప్పందాలను చేసుకుని, ఆరు నెలల ఇంటర్న్‌షిప్ ఇస్తున్నట్లు తెలిపారు. టీసీఎస్‌లో 3200 మంది చైనీయులు పనిచేస్తున్నట్లు తెలిపారు.

PUBLIC NOTICE

This is to inform below mentioned customers of M/s.Automotive Manufacturers Private Limited, that their vehicle has been lying at our workshop since last more than 3 years for want of consent for carrying out accident repairs and some of the vehicle kept ready after carrying the repairs. In spite of repeated reminder and request made by the company, you have neither given your consent to carry out the repairs nor have taken back your vehicle by paying pending due amount and the vehicle are lying at our workshop occupying valuable productive space. As per the terms and condition under the job card in the event of your failure to take back your vehicle you are liable to pay demurrage charges. The demurrage charges payable by you are mentioned in the column mentioned below this is therefore calling upon the below mentioned esteemed customers of the company to pay the bill amount and demurrage charges and take away their respective vehicles within a period of 7 days from the date of this publication, on your failure to do so we shall be constrained to conduct a public auction on your vehicle as it is condition for recovery of the bill amount and demurrage charges. Please note that we shall not be held responsible for any consequences after expiry of 7 days period.

Sl. No.	Vehicle Regn. No.	Model	Jobcard No. & Date	Customer Name & Address	Finance Company	Bill Amount	Demurrage charges in Amount
1	AP28TD2050	BOLERO MAXI TRUCK	1314-134 24-04-2013	**MR.G. SIVA NAGAIAH** H.No.209/11, LIG IV Phase, KPHB Colony, Kukatpally, Hyderabad, Telangana - 500072.	M & M FINANCIAL SERVICES LTD.	268312	288510
2	AP04K3636	BOLERO SLX	1314-315 29-05-2013	**MR.A. VIJAY BHASKAR REDDY** Flat No.104, Sandya Enclave, D.P.Enclave, Panjagutta, Hyderabad, Telangana - 500082	MAHINDRA & MAHINDRA FIN. SER. LTD.	69820	288510
3	AP28TV6085	SCORPIO SLX	1314-489 03-07-2013	**M/S. KRUPA TRAVELS** H.No.7-2-48/2, Ferozguda, Near Phool Bagh, Kukatpally, Hyderabad, Telangana - 500011	INDIAN OVERSEAS BANK	158806	272226
4	AP11AC6336	SCORPIO DX	1415-749 01-09-2014	**MR.S. RAJA REDDY** Plot No.312, Gautam Naar, Malkajgiri, Hyderabad, Telangana - 500047.	VIMAL FINANCES	18452	201957
5	AP28TD0883	MAXXIMO LOAD	RO13X000508 27-10-2012	**M/S.SRI SPANDANA CARGO SERVICE** Partner - Mr.Srungavarapu Veeraiah, H.No.5-36/1/A, Plot No.1, Prashanth Nagar, Kukatpally, Hyderabad, Telangana - 500 055.	M & M FINANCIAL SERVICES LTD.	0	331432
6	AP23J0111	SCORPIO	RO14X000461 09-07-2013	**MR.G.SRIDHAR REDDY** H.No.1-5-150, Surya Nagar Colony, Old Alwal, Hyderabad, Telangana - 500 010.	SHRIRAM TRANSPORT FIN. CO. LTD.	0	286276
7	MP66G0369	GENIO	RO14X001354 28-03-2014	**M/S.SHREE SAI DRILING COMPANY** Flat No.303, Hema Mansion, Street No.8, Habsiguda, Telangana - 500 007.	Other State Vehicle, Financier details not available	0	239905
8	AP29TB8884	XYLO	RO15X000080 18-04-2014	**MRS.PANUGANTI SANTHOSHI** H.No.3-791/86/12, Plot No.12, Padmavathi Nagar, Hasthinapuram, Hayathnagar, Hyderabad, Telangana - 500074	MAHINDRA & MAHINDRA FIN. SER. LTD.	0	236184
9	AP29TB9814	XYLO	RO15X000098 23-04-2014	**MR.KALWAKOLU SAIDULU** H.No.7-44/1, Plot No.85, Road No.3, East Gayathri Nagar, Jillelaguda, Saroornagar, Hyderabad, Telangana - 00079	MAHINDRA & MAHINDRA FIN. SER. LTD.	0	235297
10	D6K21343	MAXXIMO LOAD	RO15X000401 27-08-2014	**MR.KRISHNA VADDE** H.No.7-9/1, Vadde Colony, Chevella, Ranga Reddy District, Telangana - 501503	RELIANCE CAPITAL LTD.	0	213035
11	AP22Y5418	MAXXIMO	1112-1580 30-01-2012	**MR.M.MALLESH** H.No.3-61, Kotha Thanda, Malleboinpally, Mahabubnagar, Telangana - 509301.	MAHINDRA & MAHINDRA FIN. SER. LTD.	47398	363735
12	AP24AD1337	XYLO E8	1213-1509 18-02-2013	**MRS.JHANSI RANI REDDY** W/o.Prabhakar Reddy, H.No.6-2/302, Nalgonda, Telangana - 508001	SHIRAM CITY UNION FINANCE LTD.	245541	295413

GANU & COMPANY ADVOCATES
Sunil B Ganu / Ashish Kale

201,202,3-5-874/A,Vipanchi Estate,
Hyderguda, Hyderabad-500 029.